క్లుప్తంగా

నేటి గ్రీవెన్స్ రద్దు

జనగామ రూరల్: నేడు (సోమవారం) జరగాల్సిన గ్రీవెన్స్ సెల్‌ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలన కారణాలతో రద్దు చేశామని, ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు ఎవరు రాకూడదని తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ వర్గ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచారానికి సంబంధించిన పోస్టర్లను తాటికొండలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములుతో పాటు వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులు



బచ్చన్నపేట: బాండీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ జాతీయ చాంపియన్ షిప్ ఐస్ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు సత్తాచాటారని బాండీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన క్రీడల్లో అండర్-14 బాలికలు బంగారు పథకాన్ని, అండర్ -17 బాలురు గుజరాత్‌తో ఆడి గెలిచి బోనంజా పథకాన్ని సాధించారన్నారు. ఈ పథకాలను సాధించిన క్రీడాకారులకు అసోసియేషన్ తరఫున అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్‌లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయానికి గ్రిల్స్ చేయించిన దాత



చిల్పూరు: 15 ఏళ్ల క్రితం తండ్రి హనుమాన్ ఆలయానికి ఏదైనా అభివృద్ధి చేయాలని ఇచ్చిన మాటను నేడు కుమారుడు నిలుపుకున్నాడు. మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన కేశోజు మొగిలయ్య గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే కోరిక ఉండేది. దాన్ని పూర్తి చేయక ముందే మృతి చెందడంతో కుమారుడు కేశోజు నిరంజన్-కవిత దంపతులు రూ. 30 వేల విలువతో ఆలయానికి గ్రిల్స్ చేయించారు. ఆదివారం తల్లి జయలక్ష్మి సమక్షంలో ప్రారంభించారు. కుమారుడు సాయిచందర్, కుమార్తె సాహితి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో భజనమండలి ప్రదర్శన



దేవరుప్పుల: భద్రాచలంలో సీతారాముల విశిష్టసేవా ఉత్సవాల్లో పెద్దమడూరుకు చెందిన భక్తరామదాసు భజనమండలి సభ్యుల ప్రదర్శన ప్రతిభకు మెచ్చి ఆలయ వేద పండితులు మురళీకృష్ణమాచార్యులుచే ఆదివారం ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ విషయమై భక్తరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు మాన్యపు సిద్దేశ్వర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించే దిశలో భజన మండలి విస్తృత సేవలందిస్తున్నారన్నారు. స్థానిక నాగేష్ మహదేవ భజనమండలి మలిపెద్ది నర్సయ్య, మామిండ్ల లక్ష్మి తదితర జనమండలి సభ్యులు ఉత్సవాల్లో పాల్గొని కోలాటం, చిరుతల ఆట తదితర ప్రదర్శనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గందం లక్ష్మయ్య, ఊడుగుల ప్రభాకర్, ఉపేంద్ర, కొమరగాని పద్మ, సునీత పాల్గొన్నారు.

క్రికెట్‌లో దివ్య ప్రతిభ



కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన మసురం దివ్య క్రికెట్ ప్రతిభను చాటుకుంది. హనుమకొండ వాగ్దేవి కళాశాలలో పీజీ విద్యనభ్యసిస్తూ ఇంటర్న్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆమె విద్యా ప్రావీణ్యతను గుర్తించిన హైదరాబాద్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టం లిమిటెడ్ కంపెనీ అవకాశం కల్పించింది. గత వారం రోజులుగా కంపెనీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కంపెనీ తెలంగాణ విద్యార్థుల టీంకు దివ్య కెప్టెన్‌గా వ్యవహరించింది. ఈ క్రీడల్లో దివ్య తన నైపుణ్యాన్ని ప్రదర్శించి జట్టును ప్రథమ స్థానంలో నిలిపింది. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్ కేకే గుప్తా దివ్యను అభినందించారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్



దేవరుప్పుల: చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



స్టేషన్‌ఘన్‌పూర్: స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేదల పక్షపాతిగా పనిచేస్తున్నారని, ప్రతీ బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు అందించడం సర్వత్రా అభినందనీయమని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటికొండ, తాటికొండ శివారు జీబీ తండాలో ఆదివారం చీరలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు ఆత్మగౌరవం

దేవరుప్పుల: తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో బతుకమ్మ విశిష్టతను పెంచేలా మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేయడం ఆత్మగౌరవంగా భావించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ఆదివారం మండలంలోని నీర్మాల, నల్లకుంటతండాలో మంత్రి దయాకర్‌రావు సూచనల మేరకు బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు మలి పెద్ది శ్రీనివాస్ రెడ్డి, బానోత్ రాజన్న, ఎంపీటీసీ మేడ కళ్యాణి వెంకటేష్, ఉపసర్పంచ్ భిక్షపతి, గ్రామ కార్యదర్శి భాగ్యరాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, సీనియర్ నాయకులు ఎన్నం చంద్రమౌళి, వార్డు సభ్యులు సుగుణ, యాదమ్మ, గోరి పాల్గొన్నారు.



బచ్చన్నపేట: గంగాపూర్‌లో..

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బచ్చన్నపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడతాయని గంగాపూర్ సర్పంచ్ బందారం సుశీల అన్నారు. ఆదివారం గ్రామంలోని యువకులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామానికి ఆట వస్తువులు, డ్రెస్‌లను పంపించారని అన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల శ్రీహరి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటం అనివార్యం



జనగామకు తరలిన ఏఐటీయూసీ నాయకులు

దేవరుప్పుల: కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం అనివార్యమని సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన ఏఐటీయూసీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా అనుబంధ కార్మిక సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పాలకవర్గాల్లో ఉన్న రాజకీయ పార్టీలు అసంఘటిత కార్మికుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఓట్ల పండుగ రాగానే కల్లబొల్లి కబుర్లతో హామీలు ఇచ్చి ఆచరణాత్మకంగా వాటిని మరచిపోతున్నారని విమర్శించారు. నాయకులు బెజుగం ఎల్లయ్య, గనుపాక ఆగయ్య, ఏఐటీయూసీ మండల ప్రతినిధులు గొడిశాల శ్రీను, పైండ్ల సుధాకర్, భాషిపాక యాదగిరి, సోమన్న, యాకుబ్‌పాషా, పెద్ది భాస్కర్, కారుపోతుల శ్రీను, మేడబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



రెడ్డి సంఘం కమిటీ సభ్యులు

బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్లలో ఆదర్శ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపతి మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నిమ్మ నరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా పిన్నింటి కనకారెడ్డి, జనరల్ సెక్రెటరీగా వంగ నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మంద కమలాకర్‌రెడ్డి, గుర్రాల సిద్దారెడ్డి, వంగ చెంద్రారెడ్డి,, దాసరి కరుణాకర్‌రెడ్డి, పుర్మ రాంరెడ్డి, వడ్డెపల్లి వేణుగోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, రాంచెంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆగిరెడ్డి, బాల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం' నిధులతోనే సమగ్రాభివృద్ధి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

దేవరుప్పుల: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం పల్లెలను సమగ్రాభివృద్ధి చేయడం సాధ్యమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అక్షరగార్డెన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న చందంగా కేంద్రం అభివృద్ధి నిధులు వాడుకుంటూ దేశ ప్రధాని మోదీ పేరు లేకుండా కేసీఆర్ తన మార్కులాగా చేసే కుట్రలను ప్రజలు గమనించారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, సోషల్‌మీడియా జిల్లా ప్రతినిధి పెద్ద గౌని రాజు, కారుపోతుల అశోక్, సంగిరాజు, గొడిశాల రంజిత్, భాస్కర్, ప్రవీణ్, అజయ్, శివ , సురేష్ పాల్గొన్నారు.

పలువురికి సన్మానం



కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఏసీపీ

కొడకండ్ల: పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపికైన గిర్నితండకు చెందిన ధరావత్ నవీన్, భూక్యా నవీన్‌లను ఆదివారం ఘనంగా సన్మానించారు. జీసీసీ మాజీ చైర్మన్ అభిమన్‌గాంధీనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ పాల్గొని వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంపీపీ జ్యోతి, డీఎస్పీ సోమాని, సీఐ విశ్వేశ్వర్, ఎస్సై శ్రావణ్‌కుమార్, సర్పంచ్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్‌కు..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల జెరోసి మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్స్ అప్రిసియేషన్ డే సందర్భంగా పాస్టర్ అల్వాల ప్రవీణ్‌కుమార్‌ను సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సంఘం అధ్యక్షుడు జగ్గం ఆనందర్, కార్యదర్శి రాహుల్, కోశాధికారి ప్రవీణ్, డైరెక్టర్లు విల్సన్, మోహన్, ఇంద్ర, సుజాత, అనూష ఉన్నారు.

మత్స్యసొసైటీ డైరెక్టర్‌కు

జనగామ రూరల్: మత్స్య సహకార సంఘం సొసైటీ డైరెక్టర్‌గా మండలంలోని శామీర్‌పేట్‌కు చెందిన నిమ్మల స్వామి ఎన్నికయ్యారు. కాగా, ఆదివారం ఆయనను పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం నాయకుడు చేర్యాల సత్యనారయణ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందించారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న జంగా రెడ్డి

పాలకుర్తి: రైతులు కష్టపడి పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం రెండో రోజు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అధ్యక్షతన సంఘం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జంగా రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సి2 ప్లస్ 50 పర్సంట్ ప్రామాణికాల్లో ఇవ్వక పోవడం ప్రమాదకరమన్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక ధరలు పెరిగి పోవడంతో సాగు ఖర్చులు రైతన్నకు గుదిబండా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యానాయక్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ పనులకు మోక్షం



ప్రారంభమైన డివైదర్ పనులు

దేవరుప్పుల: జనగామ-సూర్యాపేట రహదారి నుంచి దేవరుప్పుల గ్రామానికి చేపట్టిన రోడ్డు డివైడర్ పనులు ఎట్టకేలకు పునఃప్రారంభించడంతో స్థానికులు ఊపిరిపీల్చుకుంటున్నారు. గత ఏప్రిల్ నెలలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రెండు పద్దుల కింద చౌరస్తా నుంచి కొత్తకాలనీ వరకూ రూ. 20 కోట్లతో రోడ్డు డివైడర్ పనులకు శంకుస్థాపన చేశారు. ఐతే గ్రామంలో దుర్గమాత ఉత్సవాల నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన కొత్తకాలనీ నుంచి వాగు వంతెన వరకూ అసంపూర్తిగా సీసీ రోడ్డు పనులు చేసి కొంతమేరకు సౌకర్యాన్ని మెరుగుపర్చినప్పటికీ పలు కారణాలచే మిగులు పనుల చేయకుండా చేతులెత్తేశారు. బస్‌స్టేజీ కాలనీలో నిర్మాణం పేరిట తాము అసౌకర్యానికి గురవుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా స్పందించి మరో సబ్‌కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించేలా చర్యలు తీసుకోవడంతో ఎట్టకేలకు డివైడర్ పనులకు మోక్షం కలుగడం గమనార్హం.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..



పాఠశాల ఆవరణలో ఖాళీ బీరు సీసాలు

నర్మెట: విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలను అందించే విద్యాలయాలను కొందరు ఆకతాయిల చేష్టలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణ చీకటి పడిందంటే తాగుబోతులకు అడ్డాగా మారడంతో తాగి పడేసిన, పగిలిపోయిన మందుసీసాలు, గ్లాసులతో ఆటస్థలం నిండిపోయి విద్యార్థుల, మార్నింగ్ వాకర్స్ పాలిట శాపంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

'అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'



రఘునాథపల్లి: ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తున్న జగదీష్‌చందర్‌రెడ్డి



జఫర్‌గఢ్: ప్రచారం చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భానాజీపేట, ఫతేషాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు సంక్షేమ గ్యారంటీ స్కీంలపై ఇంటింటా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు చేకూరుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన సోనియాకు ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, గొట్టం భాస్కర్‌రెడ్డి, లింగాల జోగారెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్, సర్పంచ్ ఎండీ హయతలీ, ఎంపీటీసీలు రచ్చ సోమనాథ్, పేర్ని ఉషారవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

జఫర్‌గఢ్: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు అన్నెబోయిన భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య పేర్కొన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మంపేట, లక్ష్మీనాయక్‌తండా, మగ్దుంతండా, ఓబులాపూర్, తిడుగు, సాగరంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీ జిల్లా కిసాన్ సెల్ కోఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, నాయకులు ఇల్లందుల బాబు, ఎండి హంజద్‌పాషా, అనిల్, డానియల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలపై ప్రచారం

లింగాలఘణపురం: నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇందిర ఆదేశాల మేరకు మండలంలోని నవాబుపేట, నెల్లుట్ల, మంథోనిగూడెం, నాగారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ విజయ్‌మనోహర్, మోహన్, సంపత్, రమేష్, రాజిరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి

జనగామ రూరల్: కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బాల్నె నరేష్ అన్నారు. ఆదివారం మండలంలోని యశ్వాంతాపూర్ గ్రామంలో ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కాముని జయ, శ్రీనివాస్, క్రాంతి, ప్రణయ్, సతీష్, అన్వేష్, రాకేష్ పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న అంజిరెడ్డి తదితరులు

బచ్చన్నపేట: అనారోగ్య సమస్యలను ఆదిలో నిర్లక్ష్యం చేస్తే అవి ముదిరి పెద్ద జబ్బులుగా మారుతాయని వేద ఆయుర్వేద పంచకర్మ వెల్‌నెస్ ఆస్పత్రి డాక్టర్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. డాక్టర్లు కార్తికేయ, సుచరిత, సిబ్బంది హర్షిత, వెంకటేష్, ఏలెంద్ర, వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి దొంతుల శేఖర్, మేకల బాల్‌సిద్దయ్య శ్రీనివాస్, రాజయ్య, ఫకీర్, యాదగిరిరెడ్డి, మహేష్, సుకేష్ పాల్గొన్నారు.

ఓటు విలువ తెలుసుకో.. ప్రశ్నించడం నేర్చుకో..

నర్మెట: ప్రతీ ఓటరు తమ ఓటు విలువ తెలుసుకోవాలని, ప్రజా సమస్యలపై ప్రశ్నించడం నేర్చుకోవాలని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కన్నెబోయినగూడెంలో ఆదివారం ఏర్పాటు చేసిన మేలుకో- ఏలుకో, ఓటు విలువ తెలుసుకో కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆత్మగౌరవసభకు తరలిన ముదిరాజ్‌లు

రఘునాథపల్లి: హైదరాబాద్‌లో ఆదివారం తలపెట్టిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు మండలంలోని ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నాయకులు కట్ల సదానందం, ఉత్తెపు సత్యనారాయణ, ఉప్పలయ్య, ఉప్పలయ్య ఉన్నారు.

జయప్రదం చేయండి

లింగాలఘణపురం: ఈ నెల 12,13 తేదీల్లో మండల కేంద్రంలో జరిగే సీపీఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు రాపర్తి రాజు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం గోసంగి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజు పాల్గొని మాట్లాడారు.

అనాథపిల్లలకు అన్నవితరణ



వంటకాలను అందజేసిన యూత్ సభ్యులు

నర్మెట: వెల్దండకు చెందిన నిమ్మనబోయిన సాయికుమార్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామానికి చెందిన రాక్‌స్టార్ ఫ్రెండ్స్ యూత్ మండలకేంద్రంలోని దివ్యకారుణ్య అనాథ ఆశ్రమ బాలలకు ఆదివారం అన్నవితరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు బొల్లం అవినాష్ మాట్లాడుతూ యూత్ సభ్యుడు, మిత్రుడు సాయికుమార్ తమమధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఉపాధ్యక్షుడు కాసర్ల ప్రశాంత్, సభ్యులు బూరుగు చిరంజీవి, వడ్డేపల్లి కిరణ్, కలకుంట్ల గోపాల్, ఆశ్రమ నిర్వాహకులు కె.కె.రెడ్డి, బాలలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అంజయ్యను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు



చిల్పూరు: నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

దేవరుప్పుల: బాల్యమిత్రులు కలుసుకునేందుకు ఒకసారి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం పరిపాటిగా కొనసాగుతున్న తరుణంలో మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన 1976-77 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో ఆ బ్యాచ్ ప్రతినిధి వనమాల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి పంచుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న అంబటి అంజయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ వీరసోమయ్య చేతుల మీదుగా భూపాలపల్లి జిల్లా రాఘవపేటకు చెందిన ఓ పేద పీజీ విద్యార్థి నవీన్‌కు ల్యాప్‌టాప్ బహూకరించారు.

శ్రీపతిపల్లిలో..

చిల్పూరు: శ్రీపతిపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1997-98 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, దాత కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దేవరుప్పుల: రామరాజుపల్లిలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ బండి స్నేహనర్సింహులు ఆదివారం అందజేశారు.

ఈనెల13న బహిరంగ వేలం

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 13న శుక్రవారం ఉదయం 11 గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి(అభిషేకం , వాహన పూజ సామగ్రి మినహాయించి), తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు ఈనెల 9నుంచి 12 వతేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈఓ కార్యాలయంలో రూ. 1,000 చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు.

గ్యాస్ కనెక్షన్ అందజేత

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన ఎండీ హమీదాకు ఆదివారం పల్లా యువసేన వ్యవస్థాపకుడు, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి ఆదివారం గ్యాస్ కనెక్షన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది నెలల క్రితం హమీదా భర్త మృతి చెందడంతో ఒంటరిదవడంతో స్థానిక సర్పంచ్ రాజ్‌కుమార్ పింఛన్ సౌకర్యం కల్పించగా తాను గ్యాస్ కనెక్షన్ ఇప్పించినట్లు తెలిపారు.

నియామకం

జఫర్‌గఢ్: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన రాపర్తి యాకయ్యను రజక రిజర్వేషన్ సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

రజక సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జలేందర్

బచ్చన్నపేట: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొడవటూర్‌కు చెందిన మిన్నాలపురం జలేందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ధోబీ రిజర్వేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడు గోపీ నియామక పత్రాన్ని అందజేశారు.

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా రాజన్‌బాబు

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన బత్తుల రాజన్‌బాబును బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య, నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంటి ఉపేందర్ యాదవ్ ఆదివారం ప్రకటించారు.

నివాళి

రఘునాథపల్లి: శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన మరాటి బీరయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లికి చెందిన మేడోజు సిద్దిరాములు మృతి చెందాడు. కాగా, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పంపించిన రూ. 5వేలను కాంగ్రెస్ గ్రామ నాయకుడు గాలి కృష్ణ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని షాపల్లికి చెందిన సర్పంచ్ మండల అండాలు యాదగిరి గౌడ్ తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య పార్టీ బృందంతో కలిసి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.